విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్

అరటి రైతులకు క(న)ష్టం

- అమాంతంగా పడిపోయిన ధరలు
- నెలలోపే 50 శాతం తగ్గుదల
- మరో షాకిచ్చిన గాలివాన
- కోలుకోలేని స్థితిలో రైతులు
- పరిహారం, గిట్టుబాటు ధరల కోసం ఎదురు చూపు

అరటి రైతులకు ఈ ఏడాది తీవ్ర స్థాయిలో కష్టాలు, నష్టాలు వెంటాడుతున్నాయి. ఒక పక్క ధరలు లేక ఆందోళన చెందుతుంటే మరో వైపు ఇటీవల సంభవించిన గాలివాన వారిని మరింత కుంగదీసింది. ముఖ్యంగా అరటి ధరలు రోజురోజుకూ తగ్గుతున్నాయి, నెలలోపే 50 శాతం మేర పడిపోయాయి. దీనికి లింగాల మండలంలో తోడు ఈనెల 22, రాత్రి గాలివానకు చేతికి వచ్చిన పంట నేలకొరిగింది. రైతులకు మరో మారు నష్టం, కష్టం తప్పలేదు. మరో వైపు పంట సాగైన రైతులు గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారు.



ప్రజాశక్తి- పులివెందుల టౌన్

గత నెలలోనే ఉద్యానవన రైతుకు ఊతమిస్తున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున ప్రకటనలు చేశారు. అదే సమయంలో విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా మంచి ధర రైతుకు దక్కుతున్నట్లు కూడా ఉపన్యాసాలు ఇచ్చారు . సరిగ్గా నెల తిరిగిలోపు అరటి ధరలు నేల చూపులు చూస్తున్నాయి. 25 రోజుల్లోనే అరటి ధర సగానికి పైగా పడిపోయింది. కొనుగోలుదారులు కోసం రైతులు ఎదురుచూపులు చూసే పరిస్థితి నెలకొంది. పులివెందుల నియోజకవర్గంలో సుమారు 18 వేల ఎకరాలలో అరటి పంట సాగైంది. ఏడాదికి అరటి దిగుబడి సుమారు లక్షల టన్నులు వస్తుంది.

నెలరోజుల లోపే సగం ధర పతనం

అరటి పంట చేతి కొస్తున్న సమయంలో ధరలు అమాంతంగా పడ పోతున్నాయి. నెలరోజుల ముందు వరకు అరటి టన్ను రూ. 30 వేల వరకు పలికింది. ఇప్పుడు రూ.10 వేల కూడా అడిగేవాడు లేదని రైతన్న ఆవేదన చెందుతున్నాడు. నియోజకవర్గంలో 4 వేల ఎకరాలకు పైగా చేతికి వచ్చిన అరటి పంట పడిపోవడంతో వ్యాపారులు తక్కువ ధరకు వరకు వస్తాయని ఆ కాయలను కొంటున్నారే తప్ప, బాగా ఉన్న కాయ లను కొనడానికి ముందుకు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కొనేవారు లేకపోవడంతో రైతులు ఏ రకంగా అమ్ము కోవాలో పాలుపోని పరిస్థితుల్లో ఉన్నారు. వ్యాపారులేమో బయట డిమాండ్ లేదంటూ ధరను ఆమాంతంగా తగ్గించారు. రైతులు ఎకరా నికి రూ. 1.50 లక్షల పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేస్తే ఇప్పుడు ధర తగ్గి నష్టపోయే పరిస్థితులు నెలకొనడంతో ఆందోళన చెందు తున్నారు.

ధర రోజురోజుకూ తగ్గిపోతోంది

లక్షలు ఖర్చు పెట్టి మూడు ఎకరాల్లో అరటి పంటను చేశాం. ఈ ఏడాది ప్రకృతి అనుకూలించడం దిగుబడులు బాగా వచ్చాయి. ధర. కూడా 25 రోజుల ముందు బాగుండటంతో ఈసారి సమస్యల నుంచి గట్టెక్కుతామని ఆశించాం. తీరా కోత దశకు వచ్చేనదికి చూస్తే దర అమాంతంగా పడిపోయింది. టన్ను రూ.13 వేలకు కూడా అడిగేవారు లేదు. **-కరుణాకర్ రెడ్డి, అరటి రైతు, లింగాల మండలం**

ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి

ప్రభుత్వాలు అరటి రైతులకు ఉచిత బీమా పథకాన్ని కల్పిస్తే రైతుకు కొంత ఊరట కలుగుతుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే బీమా వస్తుంది. దీంతో రైతుకు నష్టం ఉండదు. ఈ దిశగా ప్రజా ప్రతినిధులు ఆలోచించి రైతులకు న్యాయం చేయాలి **-మల్లి కేశవరెడ్డి, రైతు , లింగాల మండలం**

రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకటనలు చేస్తోంది. ఇటీవల రైతుకు గిట్టుబాటు అందిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పారు. ఆచరణలో అమలు కావడం లేదు. ఎన్నో వ్యయ, ప్రయాసలు పడి పంటలు సాగు చేసే రైతుకు గిట్టుబాటు ధర మాత్రం లభించడం లేదు. ప్రభుత్వం అనేది రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం అరటి రైతులను ఆదుకోకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తాం. **-తిరుపాల్ రెడ్డి, రైతు, పులివెందుల**

ఈ నెల 22వ తేదీ రాత్రి సంభవించిన గాలివానకు దెబ్బతిన్న అరటి పంట

కాలనీలో నిలిచిన మురుగు నీటిని చూపుతున్న సిపిఎం నాయకులు, స్థానికులు

సుందరయ్య కాలనీలో
మురుగు కాల్వలు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి బద్వేలు

స్థానిక సుందరయ్య కాలనీలో మురుగు కాల్వలు నిర్మించాలని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని పేర్కొన్నారు. మంగళవారం ప్రజాచైతన్యయాత్రంలో భాగంగా మంగళవారం సిపిఎం నాయకులు సుందరయ్య కాలనీని సందర్శించారు. స్థానికులు తమ కాలనీ సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న మురునీటి వల్ల ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కాల్వలు లేకపోవడంతో ఇళ్లముందే మురుగునీరు నిల్వ ఉంటూ దుర్గంధ భరింతంగా మారిందని వాపోయారు. తాము పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ ఏర్పడి దాదాపు 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డ్రెయినేజీ లేక నీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, పైగా అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొన్నారు. నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు, డోర్ నెంబర్లు లేవని, ఎన్‌ఒసితో మీటర్లు బిగించుకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చాలా ప్రాంతాలలో బ్రహ్మసాగర్ పైప్ లైన్ లేదని, అనేక సమస్యలు ప్రజా చైతన్య యాత్ర బృందం దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ విషయాన్ని గతంలో ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు సుందరయ్య కాలనీలో పర్యటించి కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కె.నాగబాబు,పి.మోక్షమ్మ, జి. అనంతమ్మ, పి.రాయప్ప, శాఖా కార్యదర్శులు బాలమ్మ, మస్తాన్ బీ, మూరా ప్రసాద్, సభ్యులు కె. రామలక్ష్మమ్మ గంప సుబ్బరాయుడు, వెంకట రత్నమ్మ, రోజమ్మ, సుబ్బమ్మ, రత్తమ్మ తదితర సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీడా నగర్‌లోని డ్రెయినేజీ కాలువను ఆధునికీకరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

15వ డివిజన్ పరిధానగర్‌లో దశాబ్దాల తరబడి డ్రెయినేజీ కాలువ పెండింగ్‌లో ఉందని, వెంటనే ఆధునికీకరించాలని సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ తెలిపారు. మంగళవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఫరిదానగర్ ప్రాంతాలలో సిపిఎం ప్రతినిధి బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ నగర్ నుంచి పరీడా నగర్ మీదుగా వచ్చే వరద కాలువ డ్రెయినేజీ, గుర్రపు డెక్క, జమ్ముతో పూర్తిగా పూడిపోయిందని తెలిపారు. తద్వారా దోమలు వృద్ధి చెంది ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని పేర్కొన్నారు. అందరు సమానంగా ఇంటి పన్నులు కడుతున్నారని, అభివృద్ధిలో మాత్రం అసమానతలు ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పరిధానగర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలకులు వివక్ష చూపుతున్నారని తెలిపారు. చిన్న, చిన్న సమస్యల పరిష్కారాన్ని కూడా నెలల తరబడి ఆఫీసులు చుట్టూ ప్రజలు తిరుగుతున్నారని పేర్కొన్నారు. చిన్నపిల్లలు ఇంటి వాకిలి దాటి బయటకు వస్తే డ్రేనేజీ కాలువలో పడి చాలా సందర్భాలు ఉన్నాయని చెప్పారు. ఫరిదానగర్ సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చూడతామని హెచ్చరించారు. పర్యటన కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు బి. దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేష్, ఇమ్రాన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలులో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాను గంజాయి రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు విశాఖ పట్నం, విజయవాడ నగరాల నుంచి కడపకు వచ్చే రైలు, బస్సులు, పార్సెల్ కేంద్రాల్లో మంగళవారం పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా విశాఖపట్నం నుంచి కడపకు చేరుకున్న తిరుమల ఎక్స్ ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజిని అణువణువూ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నగరంలోని బస్టాండ్, సెవెన్ రోడ్స్ వద్ద ఉన్న ప్రయివేట్ బస్సుల కార్యాలయాలలో, పార్సెల్ సెంటర్ల గోడౌన్‌లలో తెల్లవారు జామున విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణాకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సెల్‌లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఫ్యాక్షన్ జోన్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి, జిఆర్‌పి ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ నాగభూషణం, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - కడప అర్బన్ : దోపిడీ కేసులో చిన్నచౌక్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మంగళవారం డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి వెంకటేశ్వర్లు, సిఐ ఓబులేసు మీడియాకు వివరాలు విడుదల చేశారు. తెలంగాణకు చెందిన ఇన్నోవా కారును ఈనెల 15 హైదరాబాద్ నుంచి బాడుగకు తీసుకుని కడపకు నలుగురు వచ్చారని పేర్కొన్నారు. వీరు డ్రైవరును విచక్షణారహితంగా కొట్టి ఇన్నోవా కారును, రెండు మొబైల్ ఫోన్స్, బంగారు, వెండి వస్తువులను రాబరీ చేశారని తెలిపారు. మునాఫ్‌ఖాన్‌తో పాటు ఒక బాల నేరస్తుని అరెస్టు చేశామని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువ చేసే ఇన్నోవా కారును స్వాధీన చేసుకున్నామని చెప్పారు. డ్రైవర్ శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 16న రాబరీ కేసు నమోదు చేశామని తెలిపారు. ఎ వన్ రైస్ మిల్లు వద్ద ఇద్దరిని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ప్రధాన నిందితులు నూరుల్లా, తాజుద్దీన్ పరారీలో ఉన్నారని చెప్పారు. చిన్న చౌక్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో చొరవ చూపిన పోలీసులకు రివార్డు కోసం డిఎస్‌పి సిఫార్సు చేశారు. ఎస్ఐలు రవికుమార్, రాజరాజేశ్వర్ రెడ్డి హెడ్ కానిస్టేబుళ్లు వేణుగోపాల్, శివకుమార్, ఈశ్వరయ్య, రమేష్ బాబు, రామచంద్రారెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, ఖాదర్ హుస్సేన్, సుధాకర్ యాదవ్, నాగరాజు, మాధవరెడ్డి, రవిప్రకాశ్ రెడ్డి, గోపాల్, ప్రదీప్ కుమార్, ఓబులేసును డిఎస్పి అభినందించారు.

టీచర్ల పిఎఫ్ స్లిప్‌లను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాపరిషత్, మండలపరిషత్ పాఠశాలలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ వార్షిక వివరాల స్లిప్‌లను వెబ్ సైట్‌లో పొందుపరచాలని జిల్లాపరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి మైథిలికి ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్‌రెడ్డి కోరారు. మంగళవారం జిల్లా పరిషత్‌లోని డిప్యూటీ సిఇఒ ఛాంబర్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాపరిషత్, మండలపరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2023-2024 సంవత్సరానికి చెందిన పిఎఫ్ స్లిప్‌లను వెబ్ సైట్‌లో పొందుపరచాలని, నెలవారీ జమలను ఎప్పటికప్పుడూ ఆన్ లైన్‌లో ఉంచాలని పేర్కొన్నారు. స్పందించిన డిప్యూటీ సిఇఒ వెంటనే పిఎఫ్ విభాగానికి చెందిన సూపరి ంటెండెంట్‌ను పిలిపించి సమస్యల గురించి చర్చించి ఏప్రిల్ నెలాఖరులోగా పిఎఫ్ స్లిప్‌లను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని హామీనిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఖాదర్ బాషా, శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

చక్కని జీవన శైలితోనే ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి - కడప అర్బన్ : సరైన జీవనశైలిని అనుసరిస్తే మహిళలు అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చని గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్విని పేర్కొన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయము ఉమెన్ సెల్, వైవీయూ జాతీయ సేవా పథకం యూనిట్ -9, పల్లా హాస్పిటల్, కడప వారి సహకారంతో అన్నమాచార్య సెనెట్ హాల్‌లో ' గైనకాలజకల్ సమస్యలపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ ప్రారంభించారు. ప్రిన్సిపల్ ప్రొ. ఎస్. రఘునాథ రెడ్డి సభా అధ్యక్షత వహించారు. తరువాత డాక్టర్ తేజస్వీ స్త్రీ లలో సాధారణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురుంచి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.

ఉచిత న్యాయ సహాయాన్ని
సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - రాజంపేట/బద్వేలు : ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాజంపేట, బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సమితిని, బద్వేలు మండల న్యాయ సేవా సమితిని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట, బద్వేల్ సబ్ జైలు సూపరింటెండెంట్లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

ఉమెన్స్ కళాశాలలో మీట్ అండ్ గ్రీట్

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్‌లో 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం మంగళవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం బాషా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 4వ శనివారం వివిధ రంగాలలో నిష్ణాతులను పిలిపించి విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహిస్తు న్నామని చెప్పారు. అందులో భాగంగా ముఖ్య అతిథిగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఫ్యాకల్టీ మహేష్ చందూరి హాజ రయ్యారు. ఆర్ట్ ఆఫ్ లివిం గ్ లో భాగమైన బ్రీథింగ్ టెక్నిక్స్, మెడిటేషన్, పర్సనల్ గ్రోత్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ పి. సుజాత, ఇతర ఆంగ్ల శాఖ అధ్యాపకులు డాక్టర్ బి.కేశవరెడ్డి, జి.పి. ఆశాలత, జి. అజ్మతుల్లా, డాక్టర్ ఎ.వి. రమణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పస్తం అంజికి ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి - కడప : 48 డివిజన్ బుడగజంగంకాలనీలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బేడ బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజిని సన్మానించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ ఎన్నో సంత్సరాలనుండి బేడ బుడగ జంగం కులానికి ఎసి సర్టిఫికెట్లు ఇవ్వాలని అధికారులకు పలుమార్లు గుర్తు చేస్తూ ఉన్నానని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని 59 కులాల జాబితాలో తమ కులానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు ఎస్‌సి సర్టిఫికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు స్వామినాథం, అల్లూరి జోజప్ప, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, అడ్వకేట్ రమేష్ బాబు దళిత నాయకులు పాల్గొన్నారు.

'మీ గమ్యం మీ చేతుల్లో' పుస్తకం బహూకరణ

ప్రజాశక్తి- కడప అర్బన్ : వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ విజయ నరసింహారెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినులకు స్వామి వివేకానంద బోధనలతో కూడిన రామకృష్ణ మిషన్ వారు ప్రచురించిన 'మీ గమ్యం మీ చేతుల్లోనే'. అనే పుస్తకాన్ని బహూకరించారు. ముఖ్యఅతిథిగా ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ మానస చిన్నపరెడ్డి హాజరై మాట్లాడుతూ యూత్ ఐకాన్ అయినటువంటి స్వామి వివేకానంద బోధనలతో కూడిన పుస్తకాలను చదవడం వల్ల మనలో ఉత్తేజం కలుగుతుందని తెలిపారు. యోగా నిపుణులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి మాట్లాడుతూ స్నేహితులు మనలో ఉన్నా లేకపోయినా, ఒక మంచి పుస్తకం మాత్రం మనకు జీవితాంతం తోడు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ఒ.వెంకటేశ్వర రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, మిస్టర్ వి అధినేత భాస్కర్ వర్మ, జోజి రెడ్డి, వెంకట్ నారాయణరెడ్డి, శ్రీ వివేకానంద కళాశాల కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆపదలో ఉన్న ఓ వ్యక్తికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు పోలీస్ కానిస్టేబుల్ మేషాక్ బాబు. వివరాలు.. కడప నగరం ఎర్రముక్కపల్లికి చెందిన విజయ్ బాబు అనే వ్యక్తి డయాలసిస్ చేయించుకుంటున్నారు. అతనికి అత్యవసరంగా ఎబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ రక్తం అత్యవసరమని నగరంలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీస్ కళాజాగృతి బృందం కానిస్టేబుల్ మేషాక్ బాబు వెంటనే స్పందించి రక్తదానం చేసి ప్రాణాపాయం నుంచి తప్పించారు.

పేపర్ లీకేజీ వ్యవహారంపై
సమగ్ర విచారణ చేపట్టాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో వల్లూరు, వేంపల్లెలో పదవ తరగతి పరీక్షల మ్యాథ్స్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో అపోహలు తొలగించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం డిఇఒ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖాధికారి షంషుద్దీన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి అనేక అనుమానాల మధ్య నిర్వహణ సాగుతుందని అన్నారు. ప్రధానంగా ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు కొంత మంది జిల్లాలో అన్ని పరీక్షా సెంటర్లలో, అని ఇన్విజిలెటర్లు, ఎగ్జామినర్ చీఫ్‌లను ప్రలోభాలకు గురి చేసిచేస్తున్నారని పేర్కొన్నారు. అనేక రూపాలలో ప్రజలు, పత్రికల ఆరోపణలు వస్తున్నాయన్నారు. ప్రయివేటు స్కూల్స్ మేలు కోసమే వల్లూరు, వేంపల్లెలో పేపర్ లీకేజీ సంఘటనకు ప్రధాన కారణమన్నారు. వీరి స్వార్థ ప్రయోజనాల కోసం వేల మంది విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టుతున్నారని పేర్కొన్నారు. కేవలం వేంపల్లి, వల్లూరులోనే కాదని ముద్దనూరు, కమలాపురం, ప్రొద్దుటూరు, పెండ్లిమర్రి ప్రాంతాల్లోనూ ఇన్విజిలేటర్లు స్క్వాస్, ఎగ్జామినర్ చీఫ్‌లు అనేక అనుమానాలకు ప్రేరేపించేవిధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో పేపర్ లీకేజీల సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విద్యార్థులలో,తల్లిదండ్రులలో అపోహలు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో నగర నాయకులు సురేష్ పాల్గొన్నారు.

సమాజ సాధికారతకు భరోసా : ఎంఇఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని కడప మండల విద్యాశాఖ అధికారి దుద్ధికుంట గంగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరపాలక ప్రాథమిక పాఠశాల 16వ వార్డులో కెజివిబి అడ్మిషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విద్య భవిష్యత్తు సమాజ సాధికారతకు భరోసా ఇస్తుందన్నారు. తల్లిదండ్రులేని విద్యార్థినులు , తల్లిదండ్రులు ఎవరో ఒకరు లేకున్నా, మధ్యలో బడి మానేసిన పిల్లలు, బడి బయట పిల్లలు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బాలికలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కడప మండలంలోని ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలికలను గుర్తించి వారికి అనువైన కెజిబివిలలో అడ్మిషన్లు పొందేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 11లోపు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, కడప మండ ఆదిమూలం శంకర్, కృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్, జనసేన పార్టీ నాయకులు అబ్బన్నగారి రాజగోపాల్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని మంగళవారం ముఖ్య అతిథులు బొమ్మన విజయ్, తెలుగు జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఉప్పు శ్రీకాంత్, శ్రీ గణేష్ ఆటో ఫైనాన్స్ అధినేత ఉప్పు శ్రీనివాసులు ప్రారంభించారు. రామ్‌చరణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్ర, వినోద్ కుమార్, రాజశేఖర్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, సాయి కృష్ణ ఆచారి, అతికారి నాగేంద్ర, గోపాల్ నాయక్, బీజేవైఎం నాయకులు సురేంద్ర, నాయకులు, మెగా అభిమానులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేయడం అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో తోపుడుబండ్ల కార్మికుల నుంచి బలవంతంగా వసూలు చేయడం సరైంది కాదని సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి.చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. తోపుడుబండ్ల కార్మికులు చాలీచాలని దినకూలితో కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిందిపోయి డబ్బులు వసూలు చేయడం దారుణమన్నారు. కార్పొరేషన్ అధికారులు వారిని ఆదుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎవరైతే అక్రమంగా, అన్యాయంగా, తోపుడుబండ్ల కార్మికులతో డబ్బులు చేసిన వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అవినీతి సొమ్మును రికవరీ చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

కడప నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, వైసిపి హయంలో మేయర్ దోచుకున్న అవినీతి సొమ్మును కచ్చితంగా రికవరీ చేస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి అన్నారు. మంగళవారం ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. నగరంలోని బుగ్గవంకపైన లా కాలేజీ, షామీరియా మసీదు వద్ద బ్రిడ్జిలు నిర్మించి తీరుద్దామని తెలిపారు. అధికారం శాశ్వతమని, ముని మనవళ్ళు కూర్చుని తిన్నా తరగనంత అవినీతి సొమ్మును మేయర్, వైసిపి నాయకులు సంపాదించుకున్నారని చెప్పారు. దోచుకున్న డబ్బును కచ్చితంగా రికవరీ చేస్తామని పేర్కొన్నారు. రాజకీయాలనుంచి తప్పుకున్నా రికవరీ తప్పదని హెచ్చరించారు. అవినీతి చేసిన వారికి శిక్ష తప్పదని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కడప సమస్యలతో పాటు రాష్ట్ర సమస్యలను ప్రస్తావించానని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల యువత చెడు మార్గాలపై వెళుతున్నారని, దీనిని అరికట్టాలని కోరినట్లు చెప్పారు. కలెక్టర్, ఎస్‌పి, డిజిపిని కూడా ఈ విషయంలో కలిశానని పేర్కొన్నారు. 2014 ముందు ఆర్‌టిసిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రూ. వెయ్యి లోపే వచ్చేదని, రేషన్ కార్డులు లేని కారణంగా ప్రభుత్వ పథకాలు వర్తించవని తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కడప హోమియోపతి కళాశాలలో ఖాళీలను పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రిని కోరినట్లు చెప్పారు. మహిళల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులకు ట్యాబ్‌లు తీసేసి కంప్యూటర్ ల్యాబ్‌ల సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. కడప నగరంలో మంచినీటి సౌకర్యం, డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరుస్తామని చెప్పారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మద్దతుతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు రెడ్డయ్య, బాలకృష్ణారెడ్డి, రాంప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

నష్టపోయిన అరటి రైతులను ఆదుకోండి : డిసిసి

ప్రజాశక్తి - కడప : అకాల వర్షాల, వడగండ్ల వాన, బలమైన గాలికి పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో భారీగా అరటి పంటకు నష్టం వాటి ల్లిందని, తక్షణమే విచారణ జరిపి నష్టపరిహారం చెల్లించాలని డిసిసి అధ్యక్షులు విజయజ్యోతి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధం గా వేల ఎకరాలలో వడగండ్ల వాన, బలమైన గాలికి 3 వేలఎకరాల్లో పంట నష్టం వాటి ల్లిందని పేర్కొన్నారు. నష్టపోయిన అరటి రైతు లకు హెక్టారుకు రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2026 లోపార్లమెంటు నియోజకవర్గాల పునర్వి భజన విషయంలో కూటమి పార్టీలు అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రానికి హానికరమని పేర్కొన్నారు. టిడిపి మౌనం రాష్ట్రానికి నష్టమ న్నారు. పునర్విభజన వలన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధుల కేటా యింపులు మరింత తగ్గే ప్రమాదం ఉందన్నారు.

పి4తో అనేక ప్రయోజనాలు

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న హరికృష్ణ

రాష్ట్రవ్యాప్తంగా సంపన్నులను, పేదలను ఒకే తాటిపైకి తీసుకువచ్చే విధానమే పి4 అని, ఈని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, 45వ డివిజన్ ఇన్‌ఛార్జి వికాస్ హరికృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పి4పై అవగాహన సదస్సు మంగళవారం 45వ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో పుట్టిన పి4 మోడల్ ఎంతో గొప్పదని, పేదల నిర్మూలనకోసం మొదలు పెట్టినందుకు ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పి4 అంటే పబ్లిక్ ప్రయివేట్ పీపుల్ పాట్నర్ షిప్ అని తద్వారా పేదరికం నిర్మూలన సాధ్యమౌతుందని అన్నారు. రాష్ట్ర సంపన్నులే కాకుండా ఎన్‌ఆర్ఐలు కూడా ప్రభుత్వం భాగస్వాములను చేస్తుందని అంతటి గొప్ప కార్యక్రమంలో లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, సచివాలయ ఉద్యోగులు కు డేటాను ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, 45 వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

శక్తి యాప్ మహిళలకు రక్ష

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శక్తి యాప్ ఇన్‌స్టాలేషన్, డెమో కార్యక్రమాన్ని అర్బన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో శ్రీరామరక్ష అని తెలిపారు. మొబైల్ వినియోగిస్తున్న ప్రతి మహిళ ఈ శక్తి ఆప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో వినియోగించాలని సూచించారు. మహిళా కానిస్టేబుల్ తులసి మాట్లాడుతూ విద్యార్థినులు ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్ ద్వారా అపరిచిత వ్యక్తులతో మాట్లాడటం మంచిది కాదన్నారు. వివిధ రకాల ఆకర్షణకు గురిచేసి లొంగదీసుకుని చివరికి తమ ప్రాణాలకు ముప్పు తెచ్చేలా ఉన్న చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు జివి లక్ష్మయ్య, మురళి, టీం సభ్యులు, కళాశాల సీనియర్ అధ్యాపకులు రామేశ్వర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి కృష్ణారెడ్డి, మహిళా అధ్యాపకురాలు అనురాధ లక్ష్మి, సుబ్బరాయుడు, రాధారామ్, చెన్న రాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

సరుకులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో, లింగాల గ్రామం వద్ద ఉన్న దీనబంధు మానసిక విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమంలో నిత్యావసర సరుకులను విద్యుత్ శాఖ పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఇలాంటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు ప్రసాద్‌రెడ్డి చెప్పారు. పేదలకు సేవ చేయడం అనేది గొప్ప అవకాశమన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.రమేష్, కార్యదర్శి జి.నాగశేషారెడ్డి, కోశాధికారి ఎన్.నరసింహులు, వేంపల్లి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వెంకట నాగేంద్ర, పులివెందుల పట్టణం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురుమోహన్‌రెడ్డి, పులివెందుల డివిజన్ ఎఇలు, ఉద్యోగులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బెంగళూరు బేకరిలో అగ్నిప్రమాదం

- విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రూ.6 లక్షల నష్టం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల బెంగళూరు బేకరిలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్వీట్‌కు చెందిన మెటీరియల్, మిషన్ దగ్ధమయ్యాయి. సంతోష్‌కుమార్ అనే వ్యక్తి బతుకుదెరువు కోసం వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన వాణిజ్య గదుల్లో బెంగళూరు బేకరిని నిర్వహిస్తున్నాడు. రోజూలాగే సోమవారం షాపుకు బీగాలు వేసి ఇంటికి వెళ్లాడు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో బెంగళూరు బేకరిలో నుండి దట్టమైన పొగ రావడంతో సమీపంలో ఉన్న దుకాణాపు యాజమాని నాగ సుబ్బారావు అనే వ్యక్తి సంతోష్‌కుమార్‌కు సమాచారమిచ్చాడు. సమాచారం అందుకున్న ఫైర్ ఆఫీసర్ శివరామిరెడ్డి సంఘటన వద్దకు తన సిబ్బందితో చేరుకుని మంటలను అదుపుచేశారు. బేకరిలోనే స్వీట్లు తయారీ చేస్తున్నందున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఉంటుందని ఫైర్ ఆఫీసర్ శివరామిరెడ్డి తెలిపారు. దాదాపు రూ.6లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు సంతోష్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు. మంటలను అదుపు చేయడంలో ఫైర్ సిబ్బంది సోలార్ బాషా, సురేంద్రనాథ్ రెడ్డి, రఫీ బాషా, నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. **బేకరిని సందర్శించిన టిడిపి నేతలు..** ప్రమాదానికి గురైన బెంగళూరు బేకరిని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ సందర్శించారు. జరిగిన సంఘటనపై బేకరి యాజమాని సంతోష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి పరిహారం మంజూరుకు కృషి చేస్తానని బాధితుడికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గొటూరు నాగభూషణం, భాస్కర్, అల్లాబకష్, మహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి నీరు అందేలా చూడాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రతి గ్రామానికి నీరు అందించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఓబుళమ్మ అధికారులకు సూచించారు. గండికోట జలాశయం ప్రాజెక్టులో అంతర్భాగమైన సిపిడబ్ల్యూఎస్ పథకాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. అనంతరం సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్, పంచాయితీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఒహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకును పరిశీలించారు. నీటి కొరత లేకుండా చూడాలని ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి నరసింహులును ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ముకుందరెడ్డి, సిఇఒ టెక్నికల్ అడ్వైజర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ మోహన్, ఎఇ హరీష్, ఈఓపిఆర్డీ వీరభద్రుడు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఓబుళమ్మ

ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు

ఆర్‌టిసి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కూటమి ప్రభుత్వం ఆర్‌టిసి బస్టాండుల్లో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండును మంగళవారం పులివెందుల ఆర్‌టిసి డిపో మేనేజర్ రామకిష్ణ, డిఇ పోతురాజుతో కలిసి ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, స్థానికులు ఆర్‌టిసి బస్టాండ్‌ను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్సీని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే ఆర్ఎం గోపాల్‌రెడ్డికి ఫోన్ చేసి బస్టాండును ప్రారంభించే వరకు తాత్కాలికంగా బస్సులను బస్టాండులోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఆర్ఎం సానుకూలంగా స్పందించడంతో బస్సులు బస్టాండులోకి వెళ్లేందుకు ఎమ్మెల్సీ దగ్గర ఉండి రహదారిలో మట్టిని తోలించి, బస్టాండులోకి బస్సులను పంపించారు. ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అధికారికంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత త్వరలో బస్టాండును ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా బస్టాండులో ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదనపు సర్వీసులను కూడా పెట్ట నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు డివి సుబ్బారెడ్డి, జివి రమణ, ఆర్‌వి రమేష్, పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, జయ శంకర రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పులివెందుల జన సేన ఇన్‌ఛార్జి డాక్టర్ హరీష్, రవిశంకర్, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

గ్రామాల్లో కనీస వసతుల సమస్యలను తన దృష్టికి తెస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపిడిఒ వెంకటరమణ పేర్కొన్నారు. ఎర్రగుంట్ల ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఉప మండలాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే తమకు చెప్పాలని డిప్యూటీ తహశీల్దార్ యామిని సూచించారు. కోడూరు గ్రామ సర్పంచ్ వాసు దేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భూగర్భ ఖనిజ సంపద టెస్టింగ్ నిమిత్తం భూముల్లో ఒఎన్‌జిసి అనే ప్రయివేట్ సంస్థ బోర్లు వేయడం వల్ల విత్తనం సదరు రైతుకు రూ.3లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. ఆ కంపెనీ నుంచి నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. ఇందుకు డిటి స్పందిస్తూ సమస్యను విచారించాలని ఎఒకు సూచించారు. చిన్నదండ్లూరు సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు రాయితీ ద్వారా ఇచ్చే యంత్రాలు, పరికరాల గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. గ్రామాలలో సచివాలయాలలో సెక్రటరీలు లేరని, వీఆర్వోలు ఎప్పుడు వస్తారో తెలియదని, అసలు పనులు చేసే వారే లేరని సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఈఓపిఆర్డి రంతులయ్య చిలముకూరు, తిప్పలూరు, చిన్నదండ్లూరు, మాలపాడు గ్రామాలలో సెక్రటరీలు లేరన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో నియమిస్తామన్నారు. నీటి సమస్య పరిష్కారానికి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటరమణ

ప్రాధాన్యతనివ్వాలని అధికారులకు సూచించారు. డిఆర్ఒ సూచన మేరకు నల్లని దుస్తులు ధరించరాదని, మెత్తటి కాటన్ దుస్తులు వాడాలని ప్రజలకు తెలపాలని సూచించారు. గ్రామాలలో ప్రతి సచివాలయంలో ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు జ్యోత్స్న, శ్రీనాథ్ రెడ్డి, విద్యుత్ ఎఇ ప్రియదర్శన్ రెడ్డి, ఎఒ శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ ఎఇ రామకృష్ణ, ఎంపిఎం, ఎపిఒ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

ఆందోళనకారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని కలమల్ల–పోట్లదుర్తి గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో సోమవారం సాయంత్రం మృతి చెందిన భార్యభర్తలు రాజారెడ్డి (40), సుజాత(35) బంధువులు మంగళవారం పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. సోమవారం సాయంత్రం ప్రొద్దుటూరుకు ఎలక్ట్రికల్ స్కూటర్‌పై వెళుతున్న రాజారెడ్డి, సుజాతను వెనుకవైపు నుంచి వేగంగా వస్తున్న ఓమ్నీ వ్యాన్ ఢీకొంది. రాజారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన సుజాతను 108లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో ఆమె మృతి చెందింది. రోడ్డు ప్రమాదం చేసిన వారితో కలమల్ల ఎస్ఐ లాలుచీపడ్డారని, కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ మృతుల బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చారు. న్యాయం జరిగే వరకూ ఇక్కడే ఉంటామని బైఠాయించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకొని బాధితులకు మద్దతు ఇచ్చారు. న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, ముద్దనూరు సిఐ, పోలీసులు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. బాధితులకు న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

25వ వార్డు కౌన్సిలర్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు మున్సిపల్ 25 వార్డ్ కౌన్సిలర్ షేక్ మహెనూర్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైసిపి నుంచి టిడిపిలో చేరారు. కౌన్సిలర్ తోపాటు మైనారిటీ నాయకులు నూరి, 25 వార్డ్ వైసిపి కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 25వ వార్డులో అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ వారి పార్టీ నాయకులు చొరవ చూపకపోవడంతో టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా, మున్సిపల్ కౌన్సిలర్స్ మహమ్మద్ గౌస్, కమాల్ బాషా, వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలాని బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో మంగళవారం మైలవరం మండలానికి చెందిన పలువురు వైసిపి నుంచి ఎన్‌డిఎ కూటమిలో చేరారు. మైలవరం మండలం ఎంపిపి భర్త చెన్న కేశవరెడ్డి, ఎం.కంబాలదిన్నె ఎంపిటిసి బాల కొండయ్య, మైలవరం మండలం వైస్ ప్రెసిడెంట్ రామయ్య, మౌలాలిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లయ్య చేరారు.

జిఒ 77ను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జిఒ నంబర్ 77ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్‌వైఎఫ్) నాయకులు మంగళవారం పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పిఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 డిసెంబర్‌లో ప్రయివేట్ యూనివర్సిటీలు, పీజీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలో, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ వంటి టెక్నికల్ కోర్సులు చేసే వారికి ఫీజు రియింబర్‌మెంట్ ఇవ్వబోమని చీకటి జిఒ 77ను విడుదల చేసిందన్నారు. కూటమి నాయకుల హామీ మేరకు ఆ జిఒను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

అన్ని రకాల సేవలు అందించాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :గర్భిణిగా నమోదైనప్పటి నుంచి సుఖ ప్రసవం వరకు అన్ని రకాల ఆరోగ్య సేవ లను అందిస్తూ జాగ్రత్తగా అవగాహన కల్పిం చాల్సిన బాధ్యత ఆశా, అంగన్వాడీ, ఆరోగ్య కార్య కర్తలపై ఉందని వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గోపవరం ఒకటవ సచివాలయాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ టీం జిల్లా గణాంకాధికారి రమేష్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు రక్త హీనత లేకుండా చూడాలన్నారు. సమన్వయంతో పని చేయాలని సూచించారు. డిపిఎంయు నారాయణ, ఎఎస్ఒ జాకబ్, డిపిహెచ్ఎన్ఒ శాంతిలత, సిహెచ్ఒ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ బిఎ వరప్రసాద్, సిహెచ్ఒ గంగాధర్, గౌతమి, మెర్సీ బేబీ, గంగ తులసి, ఎఎన్ఎంలు జ్యోతి, సుజాత, మేరీ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి దొందూదొందే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడంలో వైసిపి, టిడిపి కూటమి పార్టీలు దొందూదొందేనని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగ యువత మోసపోయారన్నారు. ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసు కొస్తామని చెప్పి చేతులు పైకెత్తారన్నారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు భర్తీ చేయలేదన్నారు. సీనియర్ నాయకులు షేక్ కుల నజీర్, పట్టణ మాజీ అధ్యక్షుడు జిలానీబాషా, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఓబయ్య, జయరాం రెడ్డి, ఖాజాబీర్, అలీ, సమీర్, అమర్నాథరెడ్డి, నాగరాజు, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు తగవు

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే సంఘాల పట్ల నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నాయకులు గడ్డం నరసింహులు, ఓబులేష్ కత్తి, జగన్, ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళ వారం వారు విలేకరులతో మాట్లాడుతూ వెంకటేశ్వర డిగ్రీ కాలేజి కరస్పాండెంట్ హరి నారాయణ తమపట్ల ఆరోపణలు చేశారన్నారు. కాలేజీ అనుమతులను అక్రమ పద్ధతులలో సంపాదించి నిందించడం సరి కాదన్నారు. బయన్న, శీను, బెనర్జీ, దాసు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

భార్యను హత్య చేసి..భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - వల్లూరు

చెన్నకేశవులు, సుజాత (ఫైల్ ఫొటోలు)

మండలంలోని అబ్బవరం ఎస్‌సి కాలనీలో భార్య హత్య చేసి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలలోకి వెళితే మంగళవారం ఉదయం ఎర్రగుడిపాడు చెన్నకేశవులు భార్య సుజాత(40)ను విచక్షణా రహితంగా కొడవలితో నరికి హత్య చేశాడు అనంతరం మనస్థాపంతో చిన్నకేశవులు(45) సమీపంలోని రైలు పట్టాలపైకి వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. చిన్నకేశవులు మద్యానికి బానిసై అనుమానంతో భార్యను వేధించేవాడు. ఈ వేదన తట్టుకోలేక సుజాత కొన్ని నెలలగా వేరే ఇంట్లో నివాసం ఉండేది. నెల క్రితం పెద్దకుమారుడు సంతోష్ కుమార్ వివాహం జరగగా సోమవారం సంతోష్ తన అమ్మకు కాల్ చేసి మా అత్త వాళ్ళు ఉగాది కోటరికం తీసుకుని వస్తున్నారు నువ్వు ఉండకపోతే ఎలా అని చెప్పి సుజాతను ఇంటికి పిలిపించాడు ఇంటికి వచ్చిన సుజాతతో చిన్నకేశవులు మళ్ళీ గొడవపడ్డాడు. మంగళవారం ఉదయం చెన్నకేశవులు బాత్రూమ్‌లో ఉన్న సుజాతను కొడవలితో నరకగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం చిన్నకేశవులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేర విషయం తెలుసుకున్న కమలాపురం సిఐ రోషన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమితం కడప రిమ్స్‌కు తరలించారు. మృతులు చిన్నకేశవులు, సుజాతలకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడు సంతోష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

రాయచోటి నుండి కడపకు రాతి స్తంభాలుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలో డ్రైవర్ వెంకట చలపతి, సహాయకుడు మేకల ఆదినారాయణ మృతి చెందారు. మంగళవారం ఉదయం సుగాలి బిడికి గ్రామం సమీపంలోకి రాగానే ఒక్కసారిగా ట్రాక్టర్ ట్రాలీ వెనక ఎడమవైపు టైరు పేలడంతో ట్రాక్టరు అదుపు తప్పింది. ట్రాక్టరు ఒక్కసారిగా స్లో కావడంతో వెనకనే వేగంగా వస్తున్న కంకర్ లోడుతో ఉన్న టిప్పర్ ట్రాక్టర్ వెనక కుడి భాగంలో ఢీకొంది.

గాయపడిన యువకుడు

కారు ఢీకొని యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు నాలుగు రోడ్ల కూడలి వద్ద మంగళవారం సాయంత్రం బైక్‌ను కారు ఢీకొన్న సంఘటనలో కేతిరెడ్డి నాగ యశ్వంత్‌రెడ్డికి గాయాలయ్యాయి. చాపాడు పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. సీబీఐటీ కాలేజీలో బిటెక్ ఫస్టియర్ చదువుతున్నాడు. నాగ యశ్వంత్‌రెడ్డి తాడిపత్రి మండలం దిగువపల్లి గ్రామం. కాలికి తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గ్యాస్ ట్యాంకర్, బొలెరో ఢీ : డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

కడప– తాడిపత్రి ప్రధాన రహదారి మంగపట్నం గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం గ్యాస్ ట్యాంకర్, బొలెరో క్యాంపర్ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ప్రమాదంలో క్యాంపర్ డ్రైవర్ రాజేష్ ఇరుక్కుపోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన గ్యాస్ ట్యాంకర్ లారీ తాడిపత్రి వైపు వెళుతుండగా.. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం యెర్రగుండ్ల పాలెం గ్రామానికి చెందిన బొలెరో క్యాంపర్ కరివేపాకు లోడుతో తమిళనాడుకు వస్తూ ఢీ కొన్నాయి. ప్రమాదంలో బొలెరో వాహనం డ్రైవర్ రాజేష్ ఇరుక్కుపోయి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని జెసిబి సాయంతో రాజేష్‌ను బయటికి తీశారు. గ్యాస్ ట్యాంకర్ డ్రైవర్ సతీష్‌కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108లో తాడిపత్రి తరలించారు.

యూరియా కలిసిన నీరుతాగి గొర్రెలు మృతి

ప్రజాశక్తి - తొండూరు

యూరియా కలిసిన నీరు తాగి 12 గొర్రెలు మంగళవారం మృతి చెందాయి.మండల పరిధిలోని మడూరు గ్రామ రైతు వెంకటేష్ తోటలో ఈ సంఘటన చోటుచేసుకుంది. దాదాపు రూ.లక్ష నష్టపోయినట్లు కాపరి వాపోతున్నాడు. అధికారులు స్పందించి బాధితుడ్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 485/2023

కోటా వెంకట సుబ్బమ్మ, భర్త గురప్ప, 70 సం॥, హిందూ సాకిన్ డోర్‌నెం.4/974,కుమ్మరి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...వాది

Vs

పాలెం సుబ్రమణ్యం, తండ్రి సుబ్బరాయుడు, 35 సంవత్సరాలు, బట్టల వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.4/792, కుమ్మరి కొట్టాల వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...ప్రతివాది

దావా సమను

ఈ నెంబరు దావాలోని వాది, ప్రతివాది పైన ప్రామిసరి నోటు నిమిత్తం బాకీ రా కోరి రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాలో ప్రతివాది అయిన నీకు 29.4.2025 నాడు వాయిదా ఉంటు ఉన్నది. అట్టి తేది నాడు ఉదయం గం॥10.30 నిమిషములకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేనంతట నీ పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది: 29/4/2025

//By Order of the Court//

పి.చంద్రశేఖర్

వాది తరపు అడ్వకేటు, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 395/2023

కోటా వెంకట రమణయ్య, తండ్రి గురప్ప, 50 సంవత్సరాలు, కూలీ, సాకిన్, డోర్‌నెం.4/974,కుమ్మరి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...వాది

Vs

పాలెం సుబ్రమణ్యం, తండ్రి సుబ్బరాయుడు, 35 సంవత్సరాలు, బట్టల వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.4/792, కుమ్మరి కొట్టాల వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...ప్రతివాది

దావా సమను

ఈ నెంబరు దావాలోని వాది, ప్రతివాది పైన ప్రామిసరి నోటు నిమిత్తం బాకీ రా కోరి రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాలో ప్రతివాది అయిన నీకు 11.4.2025 నాడు వాయిదా ఉంటు ఉన్నది. అట్టి తేది నాడు ఉదయం గం॥10.30 నిమిషములకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేనంతట నీ పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది: 11/4/2025

//By Order of the Court//

పి.చంద్రశేఖర్

వాది తరపు అడ్వకేటు, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. 1559/2023
O.S.No. 395/2023

కోటా వెంకట రమణయ్య, తండ్రి గురప్ప, 50 సంవత్సరాలు, కూలీ, సాకిన్, డోర్‌నెం.4/974,కుమ్మరి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...పిటిషనర్/వాది

Vs

పాలెం సుబ్రమణ్యం, తండ్రి సుబ్బరాయుడు, 35 సంవత్సరాలు, బట్టల వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.4/792, కుమ్మరి కొట్టాల వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

దావా నోటీసు

ఈ నెంబరు దావాలోని వాది, ప్రతివాది పైన ప్రామిసరి నోటు నిమిత్తం బాకీ రా కోరి రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాతో పాటు I.A.No.1559/2023 పిటిషనర్ ద్వారా రెస్పాండెంట్/ ప్రతివాది తాలుకు చెందిన ఆస్తులను జప్తు కోరి రాజశ్రీ పై కోర్టు నందు పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. అట్టి పిటిషన్‌లో రెస్పాండెంటు/ప్రతివాది అయిన నీకు 11.4.2025వ నాడు వాయిదా ఉంటు ఉన్నది. అట్టి లేని నాడు ఉదయం గం॥10.30 నిమిషములకు రాజశ్రీ పై కోర్టు వారి యెదుట హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలసినది. లేనంతట నీ పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది: 11/4/2025

//By Order of the Court//

పి.చంద్రశేఖర్

వాది తరపు అడ్వకేటు, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

O.S.No. 662/2021

కుల్లు. సంజీవ కుమార్ యాదవ్, 27 సంవత్సరాలు, తండ్రి సంజీవరాయుడు, హిందు, వ్యాపారం, డోర్‌నెం.10/88, సార్వకట్ట వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...వాది

Vs

పోసిన చిన్న సుబ్బరాయుడు, మరియు పద్మావతి చనిపోయినందున వారసులు 2. రాజబత్తుల కళ్యాణి, 40 సంవత్సరాలు, భర్త ఆర్.వి.కె.చక్రవర్తి, హిందు, గృహిణి, సాకిన్ 29/152–ఎఫ్–14, ఎస్‌బిఐ కాలని, కడప టవున్. ...ప్రతివాది

2వ ప్రతివాదికి దావా సమను

ఈ నెంబరు దావాలోని వాది వద్ద పోసిన చిన్న సుబ్బరాయుడు మరియు పద్మావతి గారు బాకీ చేసి ప్రామిసరి నోటు రాయించి ఉన్నారు. అటు తర్వాత పోసిన చిన్న సుబ్బరాయుడు, పద్మావతి గారు గతించినందున వారి వారసులైన మీ పైన బాకీని వసూలు చేసుకొనుటకు గాను మీ పైన రాజశ్రీ పై కోర్టు నందు వాది దావా దాఖలు చేసిఉన్నారు. అట్టి దావాలో 2వ ప్రతివాది అయిన నీకు 9.4.2025వ నాడు వాయిదా ఉంటూ ఉన్నది. అట్టి తేదీనాడు ఉదయం గం.10.30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలసినది. లేనంతట మీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది: 9.4.2025

//By Order of the Court//

పి.చంద్రశేఖర్

వాదిపరం అడ్వకేట్,

ప్రొద్దుటూరు, కడప జిల్లా.

పత్రికా ప్రకటన

పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటుకు అద్దె వాహనాలు సమకూర్చుకొనుటకు టెండరు పిలువడమైనది.

వివరాలు ఆఫీసరు పేరు	తిరిగే ప్రాంతము	షెడ్యూల్స్ మరియు టెండరు జరుపు అధికారి
1. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు Q.A&Q.C కడప	కడప, కర్నూలు	డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సబ్–డివిజన్,Q.A&Q.C, కడప–I, కడప.
2. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు Q.A&Q.C సబ్–డివిజన్, కడప–I,	కడప డివిజన్	
3. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు Q.A&Q.C సబ్–డివిజన్, కడప–II,	రాజంపేట డివిజన్	డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సబ్–డివిజన్,Q.A&Q.C, కడప–II, కడప.
4. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు Q.A&Q.C సబ్–డివిజన్, జమ్మలమడుగు	జమ్మలమడుగు డివిజన్	డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు Q.A&Q.C,సబ్–డివిజన్, జమ్మలమడుగు కడప జిల్లా.

టెండరు షెడ్యూలు : 22.03.2025 టు 28.03.2025
టెండరు తేది : 29.03.2025 ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు
టెండరు తెరుచు సమయం : 29.03.2025వ తేది మ॥ 3.00 గం॥లకు
టెండరు వేయదలచిన వారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు Q.A &Q.C డివిజన్ కడప పేరు మీద రూ.500/–డి.డి.తో పై తెల్పిన అధికారిని సంప్రదించవలెయును.

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
Q.A &Q.C., సబ్ డివిజన్, కడప-I, కడప జిల్లా.